# CHEMISTRY - NIN FIELD TRIP (2021 - 2022)

## సిటీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**చార్మినార్ ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ సిటీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం విద్యార్థులు శనివారం తార్నాకలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ న్యూట్రియేషన్ (ఎన్ఐఎన్)లో ఏర్పాటు చేసిన శాస్త్ర విజ్ఞానం సర్వత్రా శ్లాఘనీయం కార్యక్రమాన్ని ఆచార్యులు, 18మంది రసాయన శాస్త్ర విద్యార్థులు సందర్శించారు. దేశీయంగా అభివృద్ధి పరిచిన మిస్సైల్స్ రాకెట్స్, రాడార్స్ వివిధ జాతీయస్థాయి శాస్త్రీయ సంస్థలు ఎన్ఐఎన్, డీఆర్‌డీవో, బీఎల్ఎంఆర్, ఇస్రో, సీఎస్ఐఆర్, సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సిటీ కళాశాల విద్యార్థులు సందర్శించి, సముద్ర శాస్త్ర విజ్ఞానం, డీఎన్ఏ, ఫింగర్ ప్రింటింగ్, న్యూక్లియార్ ఎనర్జీ, ఆర్‌టీ, పీసీఆర్ పరీక్ష విధానం, దేశీయంగా అభివృద్ధి పరిచిన మిస్సైల్స్, రాకెట్స్, రాడార్స్ మొదలైన అంశాల గురించి వివరంగా తెలుసుకోవటమే కాక, ఎన్ఐఎన్, శాస్త్రవేత్తలు రాజేంద్రరావు, భానుప్రకాశ్‌రెడ్డితో సంభాషించారు. సిటీ కళాశాల డా.విప్లవదత్ శుక్లా, డా.యాదయ్య, విద్యార్థులు, డా.దయానంద్, వి.వసంత, బుసి అనిల్, డా.నాగరాజు పాల్గొన్నారు.



తార్నాక నేషనల్ ఇనిస్ట్యూట్ అఫ్ న్యూట్రియేషన్ సెంటర్‌లో సిటీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు